ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో శ్రీనివాస్

బొంరాస్‌పేట, ఏప్రిల్ 2 : ఎక్కువ మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని డీఆర్‌డీవో శ్రీనివాస్ ఉపాధిహామీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ మండలంలో 7150 జాబ్‌కార్డులు ఉండగా, 13028 మంది యాక్టివ్ కూలీలు ఉన్నారని వీరందరూ ఉపాధి పనులకు వచ్చేలా చూడాలన్నారు. చెరువులు, కుంటల్లో ఒండ్రు మట్టి తొలగించడంతోపాటు కాల్వల మరమ్మతు, మట్టి రోడ్ల నిర్మాణం, భూగర్భ జలాలు పెరిగే పనులు చేపట్టాలని సూచించారు. ఉపాధి కూలీలకు రూ.28లు కూలీ పెంచడం వల్ల దినసరి కూలి రూ.300లకు పెరిగిందని, కూలీలకు దినసరి కూలీ రూ.250ల నుంచి రూ.300లు వచ్చేలా పనులు చేయించాలని డీఆర్‌డీవో శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని గ్రామాలవారీగా ఉపాధిహామీ పనులపై ఆయన సమీక్ష నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, ఎంపీవో మహేశ్, ఏపీవో మల్లికార్జున్, ఈసీ ఇలియాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం

కులకచర్ల, ఏప్రిల్ 2 : అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని కులకచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయానికి వెళ్లే దారిలో నిర్మిస్తున్న భవన నిర్మాణ యజమానికి నోటీ సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణం పనులు నిలుపు దల చేయాలని ఆదేశించారు. నోటీసులు ఇచ్చినా పనులు చేస్తే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దోమ, ఏప్రిల్ 2: మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలోని 1, 2వ వార్డుల్లో తాగు నీటి సమస్య తలెత్తింది. మిషన్ భగీరథ నీరు అరకొరగా రావడం, బోరు నీరు సైతం కొద్ది పాటిగా వదిలారు. దీంతో ట్యాంకర్ సాయంతో గ్రామస్తులకు తాగు నీటిని అందించారు.

ఎంపీడీవోగా అజయ్‌కుమార్ బాధ్యతలు..

నవాబుపేట, ఏప్రిల్2: జడ్పీ సీఈవో సుధీర్ ఆదేశాల మేరకు నవాబుపేట మండల ఎంపీ డీవోగా సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. అజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరిం చారు. ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సుమిత్రమ్మ పదవీ కాలం ముగియడంతో అజ య్ కుమార్ బాధ్యతలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

తాగునీటికి ఇబ్బందులు రావొద్దు ...

పరిగి, ఏప్రిల్ 2: గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకోవాలని పరిగి ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ హరిప్రియ సూచించారు. మంగళవారం ఎంపీపీ కరణం అరవిందరావు అధ్యక్షతన పరిగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సమావేశంలో ఎంపీటీసీలు ప్రస్తావించిన సమస్యలు తెలుసుకునేందుకు సంబంధిత అధికారులు గ్రామాల్లో పర్యటించి పరిశీలించడంతోపాటు వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రధానంగా ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎవరైనా సమస్యలకు సంబంధించి ఫోన్ చేస్తే వాటిని స్వీకరించి మాట్లాడడంతోపాటు పరిష్కారానికి చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. తమ పరిధిలో పరిష్కారం కాని వాటిని వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. గ్రామాల్లోని చేతిపంపులు, బోర్ల ఫ్లెషింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని వారు అధికారులకు సూచించారు. వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు, ప్రతి ఇంటికీ తాగునీటిని అందించారని, ప్రస్తుతం సైతం యథావిధిగా ఈ రెండు సక్రమంగా అందేలా చూసి ప్రభుత్వం బద్నాం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఖుదావందపూర్‌లోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం గత నాలుగైదు సంవత్సరాలుగా చెబుతున్నా పరిష్కరించడం లేదని ఎంపీటీసీ ఉమాదేవి పేర్కొన్నారు. రాపోల్‌లో సైతం నీటి సరఫరాకు సింగిల్ ఫేస్ మోటరు ఏర్పాటు చేయించాలని ఎంపీటీసీ రవి కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అరవిందరావు

దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, ఏప్రిల్ 2: ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ , గౌరవ వేతనం ప్రాతిపదికన వివిధ కేటగిరీల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని మెడికల్ కళా శాల ప్రిన్సిపాల్ కె.నాగమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రొఫెసర్ 5, అసోసియేటెడ్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 6 పోస్టులు ఉన్నాయన్నారు. అదే విధంగా గౌరవ వేతనం కింద సీనియర్ రెసిడెంట్ 21 ఖాళీ పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ పోస్టు లకు సంబంధించి అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఏప్రిల్ 6వ తేదీన ఉదయం 9 గంటలకు కళాశాల ప్రిన్సిపల్ ను సంప్రదించా లన్నారు. పోస్టుల వివరాలకు సంబంధించి https://gmcvikarabad.org/ ద్వారా తెలుసుకోవాలని సూచించారు.

పరిగి, ఏప్రిల్ 2 : ఇఫ్తార్‌విందు మత సామరస్యానికి ప్రతీక అని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పరిగిలోని జామా మసీదులో మైనారిటీ నాయకులు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల వారు శాంతియుతంగా జీవించాలన్నారు. ఈ కార్యక్ర మంలో బ్లాక్ వన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దాంతి పార్థసారథి, మైనారిటీ నాయకులు దస్తగిరిపటేల్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు

కొలతల పేరుతో కూలీల కడుపుకొట్టొద్దు

పరిగి: ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న వెంకటయ్య

పరిగి, ఏప్రిల్ 2: ఉపాధిహామీ పథకంలో కొలతలు వేయడం వెంటనే నిలిపివేయాలని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళ వారం పరిగి మండలం మిట్టకోడూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పని ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఉపాధి కూలీలు గత 7 వారాల నుంచి ఎండలో పనులు చేస్తున్నా కూలీ డబ్బులు రావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీ రోజుకు రూ.300 అని ప్రక టించగా కూలీలకు రోజుకు రూ.150 వరకే అందుతున్నట్లు చెప్పారు. ఈ డబ్బులు సైతం మూడు నెలలకు ఒకసారి వస్తున్నాయన్నారు. చట్టం ప్రకారం రెండు వారాల్లో కూలి డబ్బులు రానియెడల వడ్డీతో చెల్లించాలని చట్టం చెబుతుందన్నారు. ప్రభుత్వం కొలతల పేరుతో కూలీల కడుపు కొట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఉపాధికూలీలకు ప్రమాదబీమా రూ.10ల క్షలు ఇవ్వాలని, కొత్త గడ్డపారలు, గంపలు ఇవ్వాలని, పని ప్రదేశంలో తాగునీరు, నీడ సదుపా యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజు, పెంటయ్య, వెంకటయ్య, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

దోమ: ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని దోమ మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు హెచ్ సత్తయ్య డిమాండ్ చేశారు. మం గళవారం మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల పేరుతో కూలీల కడుపు కొట్టడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.కేరళ రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ రూ. 600 ఇస్తుంటే తెలంగాణలో కూలీలకు తక్కువ డబ్బులు ఇచ్చి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్య క్రమంలో మండల కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు దిర్సంపల్లి సత్తయ్య, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దోమ: కూలీల సమస్యలు తెలుసుంటున్న కార్మిక సంఘం నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, ఇతర అధికారులు

సైబర్ వారియర్స్.. సైబర్ బాధితులకు అండగా ఉండాలి

వారియర్స్‌కు కొత్త సిమ్, సెల్‌ఫోన్లు అందజేత

సైబరాబాద్ సీపీ, అవినాశ్ మహంతి

సిటీబ్యూరో, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): సైబర్‌క్రైమ్ బాధితులకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉండే సైబర్ వారియర్స్ అండగా నిలిచి.. వారికి కావాల్సిన సహకారాన్ని అందించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి సూచించారు. ఆయా పోలీస్‌స్టేషన్లలోని సైబర్ వారియర్స్‌కు కొత్త రంబర్‌తో కూడిన సెల్‌ఫోన్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయం నుంచి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ.. సైబర్ నేరాలు ప్రమాదకరంగా పెరుగుతున్నాయని, వాటిని ఎక్కడికక్కడే కట్టడి చేస్తూ మోసాల బారిన పడిన బాధితులకు వేగంగా సేవలందించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందుకు సైబర్ వారియర్లు కూడా మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. సైబర్ బాధితులు ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియదని, స్టేషన్‌లో ఉండే వారియర్స్ ప్రత్యేకంగా సైబర్ బాధితులకు సంబంధించిన సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. సైబర్ క్రైమ్ బ్యూరో అందించిన ప్రత్యేక నంబర్లకు బాధితులు ఫోన్ చేయగానే స్పందిస్తూ.. వారికి తగిన మార్గనిర్దేశం చేయాలన్నారు. బాధితులకు 1930, సైబర్‌క్రైమ్.జీవోవి.ఇన్‌కు ఫిర్యాదు చేయించడం, వారి ఫిర్యాదు స్టేటస్ గూర్చి వివరించడం, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేసే బాదితులను సంప్రదించడం..వారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్‌క్రైమ్స్ ఇన్‌చార్జి డీసీపీ నర్సింహ, ఏసీపీ రవీందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రమేశ్, రవి, నరేందర్, శంకర్‌రెడ్డి, అజయ్, నగేశ్ పాల్గొన్నారు.

నగరంలో నకిలీ నోట్ల చలామణి

ఆరుగురు సభ్యులున్న ముఠా అరెస్టు

రూ. 36.5 లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): నగరంలో నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ఓ ముఠాను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ .36, 35, 500 నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ రష్మీపెరుమాళ్ కథనం ప్రకారం.. గుంటూరు పట్టణంలోని నెహ్రూనగర్‌కు చెందిన మురళీ కృష్ణ అక్కడ కిచెన్ ఇన్‌చార్జిగా పనిచేస్తుంటాడు. మరోపక్క నకిలీ నోట్లను ప్రింటింగ్ చేసి, సర్క్యూలేట్ చేస్తుండటంతో గతంలో కావలి రూరల్, తెనాలి రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో అరెస్టయ్యాడు. ఇతడిపై మూడు పాత కేసులు ఉన్నాయి. 2023లో పటాన్‌చెరులో నివాసముండే తమిళనాడుకు చెందిన ఖాదర్‌మైదీన్‌తో పరిచయం ఏర్పడింది. ఇతడు గృహోపకరణాలు వాయిదాల పద్ధతిలో విక్రయిస్తుంటాడు. కాగా, అతడితో కలిసిన మురళీకృష్ణ నకిలీ నోట్ల తయారీ గూర్చి చర్చించాడు. ఇందులో భాగంగానే కంప్యూటర్, కలర్ ప్రింటర్, మిల్క్ వైట్ పేపర్, ఐరన్ బాక్స్, గ్రీన్ ప్లైనింగ్ లేబుల్.. తదితర సామగ్రిని సమకూర్చుకొని, నకిలీ నోట్లు ప్రింట్ చేశారు. ప్రింట్ అయిన లక్ష నకిలీ నోట్లను ఖాదర్‌మైదీన్‌కు విక్రయించాడు. ఈ క్రమంలోనే బేగంబజార్‌లో కుక్కర్ మిక్చర్ రిపేరింగ్ చేసే హితీష్‌కు కూడా ఖాదర్ విక్రయించాడు. ఆ తరువాత వాటిని హితీష్ ఓపెన్ మార్కెట్‌లో సర్క్యులేట్ చేసేందుకు కొంత కమీషన్‌తో దశరత్ కుమార్ పర్మార్, మలి రాజురామ్, ప్రవీణ్‌కుమార్ మలీలకు అందజేశాడు. ఈ నకిలీ నోట్ల సర్క్యులేట్ అవుతున్న విషయం ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తెలిసింది. దీంతో బేగంబజార్ పోలీసులతో కలిసి ఆరుగురిని అరెస్టు చేసి నకిలీ నోట్లతో పాటు ప్రింటింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

నకిలీ నోట్లు చలామణి చేస్తూ పోలీసులకు చిక్కిన ముఠా సభ్యులు

అనుమానాస్పద స్థితిలో జింక మృతి

దోమ, ఏప్రిల్ 2: జింక అనుమానాస్పద పరి స్థితిలో మృతి చెందిన ఘటన దోమ మండల పరిధిలోని శివారెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. శివారెడ్డిపల్లి గ్రామ నర్సరీ సమీపంలో జింక మృతి చెంది దుర్వాసన రావడంతో మంగళవా రం అటుగా వెళుతున్న గ్రామస్తులు జింకను గుర్తించారు. కుక్కల దాడిలో జింక మృతి చెం దిందా..? అటవీ జంతువుల దాడిలో మృతి చెందిందా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జింక మృతి చెందిన విషయాన్ని ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చామని గ్రామస్తులు పేర్కొన్నారు.

చిరుత దాడిలో మేకలు మృతి

కులకచర్ల, ఏప్రిల్ 2 : చిరుత దాడిలో మేకలు మృతి చెందిన ఘటన కులకచర్ల మండల పరిధి లోని గోరిగడ్డతండాలో మంగళవారం జరిగింది. గొడిగడ్డతండాకు చెందిన శామిలిబాయ్, దేవిసింగ్ దంపతులు తెలిపిన వివరాల ప్రకారం వారికి సంబంధించిన నాలుగు మేకలు సోమవారం రాత్రి చిరుత దాడిలో మృతి చెందాయని తెలిపారు. పొలం వద్ద కట్టేసిన మేకల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. కాగా ఈ విషయంపై అటవీశాఖ అధికారులను వివరణ కోరగా, చిరుత సంచరించినట్లు ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదని, అడవిలో ఐనాలు కూడా సంచరిస్తూ ఉం టాయని, రకరకాల జంతువులు కూడా ఉంటాయని వాటి దాడిలో మృతి చెంది ఉండవ చ్చునని తెలిపారు.

మామపై అల్లుడి దాడి.. మృతి

మియాపూర్, ఏప్రిల్ 2: కుటుంబ తగాదాల నేపథ్యంలోఅల్లుడు దాడి చేయడంతో మామ మృతి చెందాడు. మియాపూర్ ఎస్ఐ దశరథ్ కథనం ప్రకారం.. ప్రేమ్‌నగర్ నివాసి కిష్టయ్య (75) కూతురు వివాహం కొండపల్లి రవికుమార్‌తో జరిగింది. ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కిష్టయ్య.. తన కూతుర్ని ఎందుకు వేధిస్తున్నావంటూ అల్లుడిని ప్రశ్నించడంతో.. మామపై ఆగ్రహం పెంచుకున్న రవికుమార్ కర్రతో దాడి చేశాడు. తలకు తీవ్రగాయం కావడంతో కిష్టయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పరిశ్రమలో కార్మికుడి మృతి

నందిగామ, ఏప్రిల్ 2: నందిగామ శివారులోని హెచ్‌బీఎల్ పరిశ్రమలో కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన మంగళ వారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల వివరాల ప్రకారం.. పంజాబ్‌కు చెందిన దీప్‌సింగ్ (38) సోమవారం పరిశ్రమలో పనిచేస్తూ ఉన్నట్లుండి కుప్పకూలిపోయాడు. వెంటనే పరిశ్రమ నిర్వాహకులు ఆస్పత్రికి తరలించగా.. అప్పుడికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని పంజాబ్‌కు తరలించినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

పెట్టుబడుల పేరుతో మోసం...

బంజారాహిల్స్, ఏప్రిల్ 2: పెట్టుబడుల పేరుతో జనం వద్ద నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి.. మోసం చేసిన వ్యాపారి కోసం జూబ్లీహిల్స్ పోలీసులు గాలిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. వైజాగ్‌కు చెందిన శేషంరావు నిరంజన్ వ్యాపారి. బీటీఎస్ గ్రీన్‌ఫీల్డ్స్ ప్రైవేట్ లిమిటెడ్, బీటీఎస్ మైన్స్ అండ్ మినరల్స్ లిమిటెడ్, భరత్ తన్మయి ఎస్టేట్స్ తదితర సంస్థలు నిర్వహిస్తున్నాడు. తమ సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని, స్థలాలు విక్రయిస్తామని పలువురిని నమ్మించి.. వారి వద్ద నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేశాడు. నిరంజన్‌పై రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక కేసులు నమోదయ్యాయి. కాగా, జూబ్లీహిల్స్‌కు చెందిన టి.రఘురామ్ వద్ద నుంచి కూడా ఇదే విధంగా రూ.37.5 లక్షలు తీసుకున్న నిరంజన్.. మోసం చేయడంతో నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. కేసు విచారించిన నాంపల్లి కోర్టు నిందితుడికి 6 నెలల జైలు శిక్షతో పాటు తీసుకున్న మొత్తానికి రెట్టింపు మొత్తం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించడంతో పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన నిరంజన్‌ను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చాలని జూబ్లీహిల్స్ పోలీసులను కోర్టు ఆదేశించింది. తాజాగా.. న్యాయస్థానం వారెంట్ కూడా జారీ చేసింది.

■ ఆహ్వానం..

కొడంగల్, ఏప్రిల్ 2: దౌల్తాబాద్ మండలం చల్లాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి రావాల్సిందిగా రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజనీసాయిచంద్‌ను అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ మేరకు మంగళ వా రం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షుడు రమేశ్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, దౌల్తాబాద్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్యాంసుందర్ వెంకటప్ప, ప్రకాశ్ పాల్గొన్నారు.

■ పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

కులకచర్ల, ఏప్రిల్ 2 : గౌడలు ఆర్థికంగా, రాజకీయంగా, సామా జికంగా అభివృద్ధి చెందాలని కులకచర్ల మండల గౌడ సంఘాల అధ్యక్షుడు మాలె కృష్ణయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి తిర్మలాపూర్ రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని గౌడ కులస్తులు, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్యగౌడ్, బీజేపీ నాయకులు మహిపాల్, గౌడ సంఘాల నాయకులు శివకుమార్‌గౌడ్, విజయ్‌గౌడ్, రజక సంఘాల నాయకులు వెంకటేశ్, దళిత సంఘాల నాయకులు వెంకట్‌రాములు, జోగు రాంచంద్రయ్యగౌడ్, రాములు, లింగంగారి రాములు, బైరం భీమయ్య గౌడ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పాఠశాలల కమిటీలు

సమావేశంలో మాట్లాడుతున్న మండల ఇన్‌చార్జి ఎంపీడీవో జర్నప్ప

పెద్దేముల్, ఏప్రిల్ 2 : అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు కొరకు ఐకేపీ సీసీలు గ్రామాల వారీగా పాఠశాలల వివరాలను పకడ్బందీగా సేకరించాలని మండల ఇన్‌చార్జి ఎంపీడీవో జర్నప్ప అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ కమిటీల ఏర్పాటు, విధి విధానాలపై ఐకేపీ సీసీలతో సమావేశమై పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు మండలంలో ఉన్న 58 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వారం రోజుల్లో అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుతోపాటు ప్రతి పాఠశాలకూ ప్రత్యేక ఖాతాలను కూడా తెరడం పూర్తిచేస్తామన్నారు. కమిటీల వివరాల సేక రణలో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని వారం రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంటుందని ఇన్‌చార్జి ఎంపీడీవో జర్నప్ప ఆదేశించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.

■ వాహనాల తనిఖీ..

నవాబుపేట, ఏప్రిల్ 2: ఎన్నికల నియమావళి అమలులో భాగంగా మండలంలోని ప్రధాన రోడ్లపై పోలీసుల తనిఖీలు జరుగుతున్నాయి. అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్నీ ఆపి క్షుణంగా తనిఖీ చేస్తూ అవగాహన లేనివారికి అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని యెల్లకొండ గ్రామ సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదును తీసుకెళ్ల వద్దని వాహనదారులకు సూచించారు.

బస్టాండులో కనీస వసతులు కరువు

సమస్యలను పరిశీలిస్తున్న ప్రజాసంఘాల, విద్యార్థి పరిషత్ సభ్యులు

కులకచర్ల, ఏప్రిల్ 2: కులకచర్ల ఆర్టీసీ బస్టాండులో సమస్యలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి పరిషత్ సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండులో చెత్త పేరుకుపోయిందని దీనివలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగునీటి సౌకర్యం లేదని, బస్టాండులో ఉన్న బాత్‌రూమ్‌లు నిరుపయోగంగా ఉన్నా యని తెలిపారు. ఈ విషయాన్ని పరిగి డీఎం కర్ణశ్రీ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రజాసంఘాల, విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

బొంరాస్‌పేట, ఏప్రిల్ 2 : దుద్యాల మండలంలోని లగచెర్ల శివారులో మంగళవారం రాత్రి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. డ్రైవర్ శ్రీకాంత్, యజమాని రాఘవేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు